

# చీకటిని చీల్చిన చిరుకిరణం

"ఇంకా లేవలేదా వీడు? పొద్దెక్కిన తరువాత లేస్తే కొంపకి అరిష్టం కాదూ! అయినా వేరె అరిష్టం మరోటి ఏముందిలే? వీడే దాపురించాడుగా" ఖంగుమంటోంది జానకిరామయ్య గొంతు

అయిదునిముషాల క్రితమే తెలివివచ్చినా బద్ధకంగావుండి పక్కమీద పొర్లుతున్న విశ్వపతి దిగ్గున లేచాడు

అతనికి తెలుసు తండ్రి అంటున్న మాటలన్నీ తనను వుద్దేశించి అంటున్నవే అని తండ్రి అలా తిడుతున్న కొత్తలో కొరడాతో కొట్టినట్టుండేది ఆ తరువాత సూదులతో పొడిచినట్టుండేది

మరి యిప్పుడో?

నిస్తేజంగా నవ్వుకొంటూ లేచాడతను

దున్నపోతుమీద వాన కురిసిన చందమై అలవాటయిపోయింది

ఆలోచనలతోనే పక్కబట్టలు దులిపి, మడతపెట్టి మూలను వుంచాడు

ఒక తుండుగుడ్డ భుజంమ్మీదవేసుకొని పెరట్లోకి వెళ్ళాడు

నీళ్ళకాగు పక్కనే పడివున్న కచ్చికతీసుకొని, అరచేతిలో వేసుకొని, నిదానంగా పళ్ళు తోముకోవడం ప్రారంభించాడు

అతని ప్రియనేస్తాలయిన ఆలోచనలు తిరిగి కమ్ముకున్నాయి

పక్వానికొచ్చిన తరువాత ఎవరూ కోయకపోతే తనకు తానై నేల రాలిపోతుంది కాయ అంతేకాని పుట్టింది చెట్టుకు బారమవ్వదు

రెక్కలువచ్చి, కాస్త జవసత్వాలు రాగానే ఆహారంకోసం వెదుక్కుంటూ వెళ్తుంది పక్షిపిల్ల అంతేకాని యింకా తిండిపెట్టమ్మా అని తల్లినే పట్టుకు పాకులాడదు

ఒక వయసువచ్చిన తరువాత ఎవరూ చెప్పకనే తమ స్వశక్తిపై ఆధారపడడం, తమతమ నెలవులు ఏర్పరచుకోవడం పశు పక్ష్యాదుల్లో వుంది

అప్‌కోర్స్, వాటి లక్ష్యం చాలా చిన్నది

కేవలం పొట్టపోసుకోవడం మాత్రమే

కానీ ఒక్క తిండితోనే సరిపెట్టుకోగలడా మనిషి?

ఒళ్ళు కప్పుకోడానికి దుస్తులు కావాలి కాళ్ళక్రిందకి చెప్పులు కావాలి తలకి యింత నూనె కావాలి

ఇవేమీ లగ్జరీస్ కావు కనీస సామాన్య అవసరాలు

కానీ ఎంతమందికి తీరుతున్నాయని?

అరగంటయీ కూర్చున్నాడు ఏమిటో గుర్రానికి పళ్ళుతోముతున్నాడా నీ కొడుకు?

ఆ మాటలు వింటూనే చప్పున ముఖం కడుక్కోవడం పూర్తిచేసాడు విశ్వపతి ఇంటిలోకి వెళ్ళక అక్కడే వున్న జామచెట్టుపై పిట్టలని చూడడం ప్రారంభించాడు.

తండ్రి వసండాలోకి వెళ్ళాడని నిర్ధారణ అయ్యాక మెల్లగా లోపలకిపోయాడు. కాస్సేపు వంటింటిదగ్గర తచ్చాడాడు

చూసినా చూడనట్లే పనిలో నిమగ్నమయ్యింది తల్లి

కలుక్కుమంది మనసు

అక్కడినుంచి వెళ్ళిపోదామా అనే అనుకున్నాడు

కానీ జిహ్వాచాపల్యం అతన్ని కదలనీయలేదు

జంకుతూనే అడిగాడు అమ్మా కాఫీ అని

తలెత్తి చూసింది తల్లి

కాఫీ గిన్నెని పొయ్యిమీద కాసేపు వుంచి, వెచ్చచేసి, గ్లాసులో పోసి అతనికందించింది గ్లాసు అందిస్తూ ఆమె చూసిన చూపుకి అతను బాణం దెబ్బతగిలినట్టు విలవిలలాడిపోయాడు

కాఫీ గ్లాసుతో జామచెట్టు క్రిందకు చేరుకున్నాడు

వెధవ అలవాటు రేపటినుంచైనా మానెయ్యాలి గత మూడేళ్ళుగా అనుకుంటున్నట్లే ఆరోజు కూడా అనుకున్నాడు

ఒక్కో కాఫీ చుక్కా వేడిగా గొంతులో దిగుతున్నకొద్దీ మనసులో ఒక్కో భావనా కెరటం

అవును అమ్మా, నాన్న అలా ప్రవర్తించడంలో తప్పేముంది?

అంత వయసువచ్చీకూడా తను వాళ్ళపై ఆధారపడుతున్నాడు

వాళ్ళుమాత్రం ఎంతకని పోషించగలరు?

వాళ్ళకి తనొక్కడే కాదు

వెనక డిగ్రీ చదువుతున్న తమ్ముడు, పెళ్ళికెదిగిన చెల్లెలు

తండ్రి తాలూకు బాధ్యతలు పంచుకోవడం పోయి, తానే తండ్రికొక లయబిలిటీగా తయారయ్యాడు

టప్పున తలపైపడిందొక పక్షి రెట్ట

'పిచ్చిముండా! నీకూ చులకనైపోయానా?' అన్నాడు

కాఫీ తాగడం ముగించిన తర్వాత అలా బయట




నిలబడి చూస్తే హడావిడిగా వెళూ్త కనిపించాడు వాసు చెయ్యి వూపి వెళ్ళిపోయాడు

అదృష్టవంతుడు భారంగా నిట్టూర్చి అనుకున్నాడు విశ్వపతి

ఇద్దరూ పదో క్లాసు నుంచి కలిసి చదివారు

తనలాగే ఉద్యోగాలవేటలో అలసిపోయాడు వాడు

తల్లి తండ్రులకు ఒక్కడే సంతానమయినా మహా ఆత్మాభిమానం వున్నవాడు

ఎంతకాలం వాళ్ళపై ఆధారపడ్డం అని బ్యాంకు లోను తీసుకొని బస్టాండు పక్కనే చిన్న హోటల్ తెరిచాడు ఏడాదిన్నర క్రితం

దాని ప్రారంభోత్సవం తన చేతులమీదుగా చేయించాడు

ఇడ్లీముక్క నోటిలో పెడుతూ వాడేమన్నాడు?

నా జీవితంలో ఈ రోజు ఎంతో ఆనందకరమయిన రోజురా విశ్వం' ఇన్నాళ్ళకి నా కాళ్ళమీద నేను నిలబడగలుగుతున్నానంటే ఎంత గర్వంగా వుందో తెల్సా? కొంతమందైనా వైట్‌కాలర్ ఉద్యోగాలకు ఎగబడకుండా స్వంతంగా ఉపాధి చూసుకొంటే పెట్టుకోవడమా?

గ్రహించినట్లు నవ్వి చెప్పాడు వాసు

ఆ చిన్నచూపే వద్దంటాను' చదువుకీ, వ్యాపారానికి ముడిపెట్టడం ఎందుకో నా కర్థంకాదు ఆమాటకొస్తే చదివిన చదువు ప్రకారమే అందరికీ ఉద్యోగాలు దొరుకుతున్నాయంటావా? ఎంతమంది బియ్యేలు కిరాణా దుకాణాల్లో పద్దులు రాసుకోవడంలేదు? ఎంతమంది బికామ్‌లు టైపిస్టులుగా స్థిరపడిపోలేదు? ఎంతమంది బిఎస్సీలు బ్యాంకుల్లో కాషియర్లుగా పనిచేయడలేదు? అలాగే బిజినెస్సు కూడానూ సైన్సు చదువుకున్నాం కాబట్టి లాబరేటరీ సామానులు అమ్ముకుంటామంటే కుదురుతుందా?

కన్విన్స్ అయ్యాడు తను

రాత్రి భోజనాల దగ్గర ఉత్సాహంగా తండ్రికి చెప్పాడు

వింటూనే యింతెత్తున లేచాడాయన

మనమేమిటీ, మన వంశం ఏమిటీ? యింత బ్రతుకూ బ్రతికి యింటి వెనకాల చచ్చినట్లు యింత చదువూ చదివి, నువ్వు చేయబోయే నిర్వాకం యిదా? చి చి కిళ్ళీబడ్డి పెట్టుకోడానికి బికామ్ వరకు చదవడం ఎందుకు నీ టెన్త్ కాగానే చెప్పాల్సింది నాకూ ఖర్చు మిగిలివుండును అప్రాచ్యం వెధవ అప్రాచ్యం బుద్ధులు

సపోర్టుకోసం తల్లివంక చూసాడు

ఏమైనా బుద్ధుందిరా విశ్వం నీకు? ఆర్వేటివాళ్ళ వంశం అంటే ఎంతపేరని? ఇప్పుడు నాపరువు తీపడానికి తయారయ్యావా? చక్కగా ఆఫీసులో కూచుని రాజాలా సంతకం చేయాల్సిన చేతులు ముష్టి కిళ్ళీ చుట్టడం నేను భరించలేను నా కంఠంలో ఊపిరుండగా మాత్రం అలాటిపని చెయ్యకు నాయనా గాద్గదికంగా అంది

కంచంలో చెయ్యి కడుక్కుంటూ చెప్పాడు తండ్రి

చూడూ, నువ్వు మా కేమీ బరువైపోలేదు ఉద్యోగం రాకపోతే యింట్లోనే పడివుందువుకాని దిక్కుమాలిన ఆలోచనలు పెట్టుకోకు వంశానికి అప్రతిష్టతేకు అంతగా ఖాళీగా కూర్చోలేకపోతే మన కోమటి సుబ్బయ్యకొట్లో పద్దులు రాద్దుగాని దేశంలో, యింత నిరుద్యోగసమస్య వుంటుందంటావా?

చురకల్లాగే తగిలాయి ఆ మాటలు తనకి

తనూ వాడిలాగే స్వంతంగా ఏదో బిజినెస్సు చేసుకుంటేనో అనిపించింది కొంతకాలం బాగా ఆలోచించాడు

కానీ పెట్టుబడో?

అదే చెప్పాడు వాడితో

చిరునవ్వు నవ్వి చెప్పాడు వాడు

ఈ చైతన్యం నీలో రావడం సంతోషం కలిగిస్తోందిరా బ్రదర్ పెట్టుబడిదేముంది? ఏ బ్యాంకైనా యిస్తుంది హామీ అంటావా - నేనిస్తాను ఇంతకీ ఏ బిజినెస్ చేద్దామను కుంటున్నావు?

బిజినెస్సయితే చేద్దామని నిర్ణయించుకున్నాడు గాని ఏది చెయ్యాలో తోచలేదు తనకి అదీ వాడే చెప్పాడు

చక్కగా నా హోటలు పక్కనే పాన్‌షాపు పెట్టుకో గ్రాడ్యుయేట్ పాన్‌షాపంటే విరగబడివస్తారు జనం సైడుగా పేపర్లు మాగజైన్లు కూడా అమ్మడం ప్రారంభించు బ్యాంకువాళ్ళిచ్చే అయిదువేల లోన్ దీనికయితే బాగా సరిపోతుంది ఏమంటావు?

ఫస్ట్‌క్లాస్ డిగ్రీ తెచ్చుకొని చివరికి పాన్‌షాప్

నెలకో రెండొందలైనా యివ్వకపోదు

అంతే! అంతటితో తన పదకం ఆగిపోయింది

ఆలోచిస్తే తనకూ అనిపించింది అంతంత మునాపాటిలు పుట్టిన వంశంలో పుట్టి అలాంటి పరువుతక్కువ పనిచేయడమా అని? ఇలాంటి చిన్న పనులు చేయి పూనుకుంటే యిక డిగ్రీలకు విలువేముంది?

ఏరోజైనా మంచి ఉద్యోగం రాకపోదు తన కష్టాలు తీరకపోవు

అంతేకాని యిప్పటికే తనగురించి ఎంతో కష్టపడిన తల్లితండ్రులను ఈ పనిచేసి మరింత కష్టపెట్టలేడు

ఎందుకురా ఎప్పుడూ నీ కా వెదవ ఆలోచనలు? కూడు పెట్టేనా? గుడ్డపెట్టేనా? తొందరగా స్నానం కానిచ్చి రేషన్‌షాపుకు పోయి సరుకులు పట్రా డబ్బు యిస్తూ చెప్పాడు తండ్రి

తలవూపి, మౌనంగా అందుకున్నాడు విశ్వపతి

బావినుండి నీళ్ళు చేదుకొని ఒంటిపై పోసుకోసాగాడు తండ్రి బోజనం ముగించి ఆఫీసుకి వెళ్ళినతరువాత

చల్లటి నీళ్ళు శరీరంపై జారుతుంటే ప్రాణానికి హాయిగావుంది

ఒట్టి చేతులతో నేరుద్దుకోసాగాడు

అతను సబ్బు, పేస్టు, పౌడరు వగైరా ఖరీదయిన వస్తువులు వాడడం మాని చాలాకాలమయ్యింది

ఆరకంగానయినా తండ్రికి ఖర్చు తగ్గిద్దామని అతని తాపత్రయం

కన్నవాళ్ళపై తన భారం ఎంత తక్కువయితే అంత మంచిదని విశ్వపతి ఉద్దేశ్యం గత రెండేళ్ళుగా అతనొక యోగిలాగే జీవితం గడుపుతున్నాడు

కౌపీనం దరించి, కమండలం చేబట్టనిదే యోగికి విలువలేనట్లు, ఉద్యోగంలేని అతనికీ విలువలేదా యింట్లో

మరో బకెటు చేది తలపై దిమ్మరించుకుంటుండగా హఠాత్తుగా అతనికి గుర్తుకొచ్చింది ఆరోజు ఏ తేదీయో

జూలై పది

ఎస్ ఈరోజు జూలై పదవ తారీఖు

ఇవాళ తన జీవితంలో ఒక ముఖ్యమయిన సంఘటన జరుగుతుందని చెప్పాడు పేరేపు సిద్ధాంతి

అతను జాతక చక్రాలు చూడ్డంలోనేకాదు, సంఖ్యా శాస్త్రంలోనూ దిట్ట ఈ రెంటికీ సమన్వయంచేస్తూ, తన భవిష్యత్తు చెప్పాడతను

ముఖ్యమయిన సంఘటన జరుగుతుందని చెప్పారుకానీ, అది ఎలాటిదో చూచాయగానయినా చెప్పలేదు ఎంత ఒత్తిడిచేసినా


ఆయన చెప్పినది యింతకుముందు ఎంతమంది జీవితాలలోనో నిజమయ్యింది మంచి పేరుంది ఆయనకి

చూడాలి ఈ రోజు ఆయన చెప్పినట్లు తన జీవితంలో జరగబోయే ఆ ముఖ్యమయిన మహత్తర సంఘటన ఏమిటో?

నిరుద్యోగికి, అందునా తనలాటివాడికి ఉద్యోగం రావడానికి మించిన గొప్ప సంఘటన ఏముంటుంది జీవితంలో మరొకటి?

తను రెండు యింటర్వ్యూలు యిచ్చివున్నాడు ఇచ్చి నాలుగయిదు నెలలపైనే కావస్తోంది తను బాగానే చేసాడు బహుశా యిన్నాళ్ళకు దేవుడు కనికరించి, అదృష్టం తగిలి ఉద్యోగలక్ష్మి వరిస్తుందేమో?

హుషారుగా స్నానం కానిచ్చాడు ఉతిన బట్టలు తొడుక్కొని, నున్నగా తల దువ్వుకొని ఈల వేసుకుంటూ తల్లి దగ్గరకి వచ్చాడు




రేషన్‌షాపుకెళ్ళొస్తా నూనెకి క్యారేజ్ యివ్వమ్మా అన్నాడు

చాలా కాలం తరువాత అతను ఉత్సాహంగా ఉండడం గమనించింది ఆవిడ వీడికేదో ఉద్యోగం వచ్చి ఇలాగే ఎపుడూ సంతోషంగా ఉండిపోతే ఎంత బాగుండును అనుకొంటూ నిట్టూరుస్తూ ఇచ్చింది

ఈల కంటిన్యూ చేస్తూనే రేషన్ దుకాణానికెళ్ళాడు విశ్వపతి

ఎప్పటిలాగే అక్కడ కూడా పెద్ద క్యూ

రెండు గంటలు గడిచిన తరువాత అతని వంతు వచ్చింది

కావలసినవి తీసుకుని వెనుతిరిగాడు

ఆయనా? మన నిరుద్యోగులందరం కలిసి ఒక సంఘాన్ని స్థాపిస్తే దానికి సీనియర్ మోస్ట్ మెంబరు ఎప్పుడైనా అతగాడే అవుతాడు

వెనకనించి ఎవరో కామెంట్ చేస్తున్నారు

నవ్వుకున్నాడు విశ్వపతి

సారీ మిత్రమా, నువ్వేర్పాటు చేయబోయే సంఘంలో కనీసం మెంబర్‌గా కూడా ఉండలేను నా నిరుద్యోగానికి ఇదే చివరి రోజు అనుకున్నాడు

సరుకులు ఇంట్లో పడేసి పోస్ట్‌మాన్ రాక కోసం ఎదురురు చూడసాగాడు ఈలోగా తల్లి బోజనానికి పిలిస్తే, ఆదరాబాదరాగా నాలుగు మెతుకులు కతికి తిరిగి వరండాలోకి వచ్చాడు

అతని వాలకం విచిత్రంగా ఉంది తల్లికి

'వింతగా ప్రవర్తిస్తున్నాడు వీడీ రోజు ఏమిటో' అనుకుంటుందావిడ

గంటన్నర నిరీక్షించిన తరువాత వీధి చివర కనిపించాడు పోస్ట్‌మాన్ ఎందుకో చెప్పరాని టెన్షన్ అనిపించింది

పోస్ట్‌మాన్ ఇంటికొచ్చి ఇచ్చేంతవరకు ఎందుకు, అతని దగ్గరకే వెళ్ళి కనుక్కుంటే పోలా అనుకున్నాడు

అంతలోనే సెంటిమెంట్ అడ్డొచ్చింది

తానెప్పుడు పోస్టుమాన్ దగ్గరకెళ్ళి అడిగినా ఉత్తరాలు లేకపోవడమో రిగ్రెట్ లెటర్స్ రావడమో జరుగుతోంది

ఈ రోజు ఈ రెండూ భరించలేడు తను

ఎందుకో ఇవేళ తనక అపాయింట్‌మెంట్ ఆర్డరు వస్తుందని తెగ నమ్మకంగా ఉంది పోస్ట్‌మాన్ వచ్చి ఇవ్వనీ

అతను నవ్వుతూ అందిస్తే తానూ నవ్వుతూ అందుకుంటాడు

బక్షీస్ ఇస్తాడు

ఇంట్లో వాళ్ళు సంతోషం పొందుతారు

తెలిసిన వాళ్ళందరికీ చాటింపు వేస్తాడు తను

నిరుద్యోగి రక్కసి కోరల నుండి విముక్తి పొందుతాడు

# ప్రాణం తీసిన అచ్చు తప్పులు



తెలుగులో అచ్చు తప్పుల్ని ముద్దుగా ముద్రారాక్షసాలు అంటూంటాం రాక్షసంగా ప్రాణం తీసిన అచ్చుల తప్పు కనీసం ఒకటుంది

1650-1712 మధ్య కాలంలో జీవించిన కార్లో అలెస్సాన్డ్రోగుయిడి ప్రఖ్యాతి వహించిన ఇటాలియన్ కవి, నాటకకర్త అయన ది బుక్ ఆఫ్ హెూమిలీస్ అనే 16వ శతాబ్దపు ఇంగ్లీషు పుస్తకాన్ని శుద్ధ లాటిన్ భాషలోకి అనువదించి అచ్చు ఇచ్చాడు మొదటి కాపీని తీసుకుని వాటికన్‌లో ఉన్న పోప్ క్లెమెంట్- 11కి ఇయ్యాలని అయన సత్సంకల్పం దారిలో ఆయన ఉన్నవాడు ఊర్కోక ఆ పుస్తకం పేజీలు తిరగవేయసాగాడు అందులో ఒక చోట సైని (లేకుండా) అని ఉండడానికి బదులు సిన్ (పాపం) అని అచ్చయి ఉంది దానిని చూడగానే ఆయన దిగ్భ్రమ చెందాడు అంతటి పవిత్ర గ్రంథంలో పాపం ప్రశంస ఉండేసరికి ఆ పాపాన్ని పరిశుద్ధ పోప్‌కు ఎలా అందియ్యాలా అన్న దిగులుతో షాక్ కలిగి, ఆ షాక్ నుంచి తేరుకోకుండానే కన్నుమూశాడు

-కె. ఆర్. కె. మోహన్

అతను ఊహల్లో ఉండగానే పోస్ట్‌మాన్ సమీపించాడు

విశ్వపతి చేతిలో రెండు కవర్లుంచి, ముందుకు వెళ్ళిపోయాడు

ప్రమ్ ఎడ్రస్సులు చూసాడతను ఆ రెండూ తను ఇంటర్వ్యూలిచ్చిన ఆఫీసుల నుంచి వచ్చాయి

భగవంతుడా కనీసం ఒక ఉద్యోగమయినా తగిలేట్లు చూడు

ప్రార్థిస్తూ జాగ్రత్తగా కవరు చింపాడు

అతని మొర భగవంతుడు విన్నట్లు లేదు

అతన్ని ఉద్యోగంలోకి తీసుకో లేకపోయినందుకు విచారిస్తూ ఆ ఆఫీసు వాళ్ళు పంపిన రిగ్రెట్ లెటర్ అది

వణుకుతున్న చేతులతో రెండో కవరు విప్పాడు

కొద్దిపాటి గ్రామరు తేడాతో అందులోనూ అదే మేటరు

అలాగే కుప్పకూలిపోయాడు విశ్వపతి

అయిపోయింది తన చివరి ఆశ కూడా తెల్లారిపోయింది

ఆ ఇంటర్వ్యూలే తన చివరివి వాటితో ఏజ్ లిమిట్ దాటిపోయింది

గవర్నమెంట్ ఉద్యోగాలకు తనిక పనికిరాడు

ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాలు రానేరావు

కోమటి సుబ్బయ్య కొట్లో దినమంతా కేవలం రెండొందల రూపాయల కోసం పద్దులు రాయడం తన వల్ల అయ్యే పని కాదు

తన బ్రిలియంట్ అకడమిక్ కెరీర్, అప్ టు డేట్ జనరల్ నాలెడ్జి, షార్ప్ బ్రెయిన్, అన్నీ బూడిదలో పోసిన పన్నీరేనా? అయ్యో!

ఇక ఇంట్లో ఎలా మెసలడం?

అమ్మా నాన్నలకి ముఖమెలా చూపడం?

తనిక నిరుద్యోగ సంఘంలో పర్మనెంట్ మెంబర్‌గా ఉండిపోవాల్సిందేనా?

నో నో అలా జరగడానికి వీల్లేదు

తను బ్రతికి ఏం సాధించేటట్లు?

తనలాంటి వాళ్ళు బ్రతికి భూమికి, కుటుంబానికి భారం కావడం కన్నా శాశ్వతంగా చావడమే మేలు

సిద్ధాంతిగారు చెప్పిన అతి ముఖ్యమయిన సంఘటన ఇదేనేమో!

క్షణాల్లో అతనో నిర్ణయానికొచ్చాడు

ఆత్మహత్య చేసుకోవడమే నయం క్షణం క్షణం చావడం కన్నా ఒకేసారి చావడం మంచిది కదూ!

జేబులో తండ్రి ఇచ్చిన డబ్బులో రేషన్‌కి పోగా కొన్ని చిల్లర నోట్లు మిగిలాయి వాటితో ఒక మంచి తాడు రాకపోదు

హైస్కూలు గ్రౌండుకి ఆనుకొని ఉన్న మామిడి తోపులో ఉరిపోసుకుంటే అడ్డేవారే లేరు లోకానికి తెలిసేటప్పటికి సమయం పడుతుంది

ఒక నిశ్చయానికొచ్చి మామిడి తోపు కేసి అడుగులేసాడు విశ్వపతి

గ్రౌండులో గాలిపటాలెగురవేస్తూ హుషారుగా ఆడుకొంటున్నారు పిల్లలు

ఈ వయసులోనే ఆనందించండి బాబులూ! డిగ్రీలు పుచ్చుకొన్నాక నిరుద్యోగ సమస్యే కద మళ్ళీ అనుకున్నాడు

తోపు దట్టంగా, చీకటిగా ఉంది ఎవరూ లేరు

ఆత్మహత్యకి అనువయిన చోటు ఎంచుకున్నాడు

ఆ ప్రదేశం నుంచి తను ఎవరికీ కనిపించడు తన ప్రయత్నానికి అడ్డు రారెవరు!

ఉరిపోసుకోవడానికి బలమయిన తాడు తీసుకొంటే సరి

ఆటస్థలం దాటి, అర ఫర్లాంగు వెళ్తే దొరుకుతుంది

తోట నుంచి బయటపడి ఆటస్థలంలోకి వచ్చాడతను-

ఆ గ్రౌండ్ దాటబోతూండగా అతనికి ఎవరో పిల్లాడు ఏడుస్తున్న ధ్వని వినిపించింది

తల తిప్పి చూశాడు

అక్కడ చిన్న పిట్ట గోడకు చేరబడి ఏడుస్తున్నాడొక ఏడేళ్ళ బాబు పట్టించుకోకుండా తన మానాన తను వెళ్ళ బుద్ధికాలేదు విశ్వపతికి

ఎందుకు బాబూ ఏడుస్తున్నావు లాలనగా అడిగాడు

వాడు వెంటనే చెప్పలేదు అతి ప్రయత్నం మీద వెక్కిళ్ళ మధ్య చెప్పాడు రెండ్రూపాయలు పెట్టి కొత్త గాలిపటం కొని తెచ్చాడట ఎగరేసుకోడానికి వాడో పది నిముషాలయినా ఎగరేసుకోక ముందే, వాడి కంటే కాస్త పెద్దవాళ్ళు వాళ్ళ గాలిపటంతో వీడి గాలిపటం తెంచేసారట

గాలిపటాలు ఎగరవేయడంలోనూ, ఎగురుతున్న వాటిని పోటీపడి తెంచడంలోనూ ఎక్స్‌పర్ట్ ఒకప్పుడు విశ్వపతి

చనిపోతూ, చనిపోతూ ఆ ఆట ఆడాలనిపించింది మళ్ళీ అతనికి ఆ బాబు మాటలతో, చనిపోయే ముందు ఆ పసివాడి ఏడుపుని నవ్వుగా మార్చిన సంతృప్తి దక్కుతుంది


## హెచ్చరిక

ఈ లోకం సంగతి
అప్పుడే కళ్ళిప్పిన
ఆ పసిగుడ్డుకీ
తెలిసి పోయిందా!!
అలా
కేర్ కేర్
అని
ఏడుస్తోంది

-ఆదిభట్ల రామప్రసాద్

## ఇ'వేమన' పద్యాలు

ప్రజాసేవ




శుష్క బుద్ధి చేత శుశ్రూషలొల్లని
నిష్ఠ బట్టి యేమి నిజమెఱింగె
కష్టమైన విద్య ఘనులకు నబ్బురా
విశ్వదాభిరామ వినురవేమ.

అంతేనా? మనం కూడా ఆ గాలి పటాలని తెంచిపారేద్దామా? అడిగాడు అతను బాబు తల ఊపాడు

విశ్వపతి, బాబు కలిసి దుకాణానికి వెళ్ళి గాలిపటం కొనుక్కొచ్చారు

గ్రౌండుకి ఒక మూలగా నిలబడి గాలిపటం ఎగరవేయడం ప్రారంభించాడు అతను దారం వుండ పట్టుకొని వెనకనే బాబు కొంచెం సేపట్లోనే అతని గాలిపటం మిగిలినవాటితో సమానంగా పైకెళ్ళింది

అప్పుడు చెప్పు బాబూ మనదగ్గరున్న ఆ మూడు గాలిపటాల్లో నీ కేది కావాలో అన్నాడు

# చీకటిని చీల్చిన చిరుకిరణం

పచ్చదాన్ని చూపెట్టాడు బాబు

అప్పటికే రెండు గాలిపటాలు ఒకదానినొకటి తెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి ఒకటి వీళ్ళ గాలిపటంవైపు వస్తోంది

ఒడుపుగా పచ్చగాలిపటం చుట్టూ దారం బిగించాడు విశ్వపతి ఒక నిముషంసేపు గాలిలో అంత ఎత్తున గాలిపటాల మధ్యన సంఘర్షణ

చివరికి జోహారు అంది అది బాబు ముఖం యింతయ్యింది

ఆ తర్వాత విశ్వపతి విజృంభించాడు

ఫలానా గాలిపటం అని బాబు చెప్పడం, విశ్వపతి దాని ఆట కట్టించడం నీలమూ, ఎరుపు, ఆకుపచ్చ, పింక్ ఎన్నో రంగులు గాలిపటాలు విశ్వపతి దాటికి ఆగలేక తెగిపోయాయి

బాబు చప్పట్లమధ్య, కేరింతలమధ్య సమయమే తెలియలేదు

ఇక యింటికిపోతా అంకల్ సాయంత్రం అయిపోయింది అన్నాడు బాబు

మళ్ళీ రేపొస్తావుకదూ వెళ్తూ వెళ్తూ అడిగాడు వాడు

అలసటగా అనిపించింది విశ్వపతికి పచ్చికపై వెల్లకితలా అలానే పడుకున్నాడు మనసంతా అనిర్వచనీయమయిన అనుభూతి

కొద్దిసేపు గడచిన తరువాత అనికి గుర్తొచ్చింది – తాను ఆత్మహత్య చేసుకుందామనుకున్న విషయం

అంతలోనే బాబు ఏడుపుముఖం, ఆ తర్వాత వాడికేరింతలు గుర్తొచ్చాయి

ఓ పసివాడి కన్నీళ్ళు తుడిచి, వాడికి ఆనందం అందించిన తను స్వంతంగా కన్నీళ్ళు తుడుచుకో డానికి అశక్తుడా?

గాలిపటాలను చాకచక్యంగా తెగ్గోసినట్లే తన చుట్టూ ఆవరించిన ఈ కష్టాలనూ పటాపంచలు చేయలేడూ?

ఉద్యోగం దొరకనంతమాత్రాన ఆత్మహత్యకి సిద్ధపడడమేనా?

ప్రభుత్వ ఉద్యోగమొక్కటే బతుకుతెరువా?

చ ఎంత పిరికగా ఆలోచించాడు తను

వాసుగాడు చెప్పినట్లు పాన్‌షాపైతే మాత్రమేం?

అయినా చదువుకీ, బిజినెస్‌కీ సంబంధం పెట్టడం యేమిటి?

చదివిన చదువునుపయోగించి, మెదడులోని గుజ్జు నుపయోగించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు వాసుగాడు చేస్తున్నదీ అదేగా!

తానూ పాన్‌షాపు పెట్టుకొని స్వయంకృషితో పైకివెళ్ళవచ్చు

అమ్మా, నాన్న లేమైనా అననీ!

లోకం ఏమైనా అనుకోనీ!

తా నేమీ కానిపని చేయడంలేదుగా! ఎవరింట్లోనో దోచుకోవడం లేదుగా! రెక్కల కష్టంపై ఆధార పడుతున్నాడు

ఎవరిపైనా ఆధారపడకుండా, స్వంత కాళ్ళపై నిలబడడం ఎంత గర్వకారణం

ఇప్పుడే వెళ్ళి అడుగుతాను వాసుని తగిన సహాయం చేయమని అనుకొంటూ నిలబడ్డాడు విశ్వపతి అడుగు ముందుకేసాడు

ఇప్పుడతని అడుగు బంగారు భవిష్యత్తులోకి

అతని ప్రస్థానం వెలుగుబాటలోకి ☐